


'ఉచిత నేత్ర వైద్యశాల'
ఊరికంతా కనిపించేటంత పెద్ద

బోర్డు!
"పోండి, పోండి-వుచిత నేత్ర

వైద్యమనగానే ఎందుకూ పనికి రాని అడుక్కుతినే వుల్ఫా వెధవలంతా వచ్చేస్తున్నారు. చెప్పేది టోళ్ళను సూడరు" అంటూ వెనక్కి లాగింది.

కాని, నాగనికి ఆశ ముందుకు



# ముందుళ్ళరిదెంత?

— అరిగె రామారావు

మీకే. పోండి. ఓరి ముసలోడా! చెప్పుతుంది వినినిపిస్తోందా- లేదా? కళ్ళతో పాటు చెవులు కూడా పోయాయా?"

తెల్లటి బట్టలేసుకుని గాంధీ టోపీ పెట్టుకున్న కాంపౌండర్లు కాట్లకుక్కల్లాగా మీదపడి బయటికి తరిమికొట్టేశారు.

సత్తి తండ్రి చెయ్యి పట్టుకుని, "పదవే అయ్యా! ఈళ్ళు మనసం లాగుతూంది.

"బాబ్బాబు! సచ్చి నీ కడుపున పుట్తా. ఆ డాక్టరుబాబు వచ్చేదాక ఈడే కూకుంటాం. ఆ బాబు కాళ్ళ మీద పడతాను. దరమ పెబువు దయ సూపిత్తాడు. నా కంటికి ఆపరేసను సేత్తాడు...."

"ఆఁ, చేస్తాడు – చేస్తాడు. ముందు మా పెళ్ళి చేస్తాడు— మిమ్మల్ని లోపలికి రానిచ్చి

నందుకు" అన్నాడొకడు.

"డాక్టరుబాబుకి చెయ్యి తడపనిదే కన్నెత్తి కూడా చూడడు. నీలాంటి అడుక్కుతినే వెధవలకు ఆయన ఉచితవైద్యం చేస్తాడనుకుంటున్నావా ఏం?" అన్నాడు మరొకడు.

వాళ్ళకు డాక్టరుగారి దొడ్డ మనస్సు తెలుసు మరి!

"పోరా ముసలోడా! నీకు కళ్ళు లేకపోతే ఈ లోకానికేం నష్టం లేదు. పోపో-" అని గేటు బయటికి తరిమేశారు.

"పదవే తల్లీ, పదా! అందరూ ఈడ దరమానికి కంటి అపరేషను సేత్తారంటే ఆశపడి వచ్చా—" కర్ర పోటేసుకుంటూ కూతురు సత్తి వెనకాల నడిచాడు నాగడు.

"నేను ముందే చెపితే యిన్నావా? రా-రా అని లాక్కొచ్చావు. అయిందా సమ్మదం. ఎండెక్కిపోనాది. బేగి రాయే అయ్యా!" అంటూ సత్తి అడుగులు వడి వడిగా వేయసాగింది.

కాని పాపం - నాగడు అడుగులు. కూతురంత వడిగా పడటం లేదు. వెనకపడిపోతున్నాడు. దానికి కారణం వయస్సులో వున్న వార ఒక్కటే కాదు — నాగడు అవిటివాడు. ఒక కాలు కుంటి. కర్ర పోటేసుకుంటూ నడుస్తాడు. పైగా ఈ కళ్ళు మసకలొకటి. అంతవరకు చూపు బాగానే వుండేది. ఈ మధ్యనే కళ్ళల్లో పువ్వులు పుట్టాయి. ఎదర వున్నవి అంతా మబ్బు మబ్బుగా, మసగ్గా అలికేసినట్లు కనిపిస్తున్నాయి.

"అయ్యా! నీవు మరీద కూకుంటావా? సింతతోటకెళ్ళి కూప్ని గంజినీళ్ళు కాసుకొత్తాను" అంది.

ఇలాటి దిక్కులేని వాళ్ళను ఆదరించే చల్లని తల్లిగా, అంబేద్కర్ కాలేజి ఎదురుగా ఒక పెద్ద చింతతోట వుంది. ఈ దిక్కులేని పక్షులన్నీ అక్కడకి చేరుతాయి. ఏ చెట్టుక్రిందో మూడురాళ్ళు పెట్టుకుని గంజినీళ్ళు కాచుకుంటారు. ఆ చెట్ల చల్లనినీడలో రవ్వంతసేపు కునుకు తీస్తారు.

నాగడు కళ్ళు చికిలించుకుని చూస్తూ, "ఎంకటేస్పరసామి గుడే కదా తల్లీ? ఈ గుడే మనకు దిక్కు!" అంటూ, ఒక లైటు స్తంభం దగ్గర సర్దుకుని కూర్చున్నాడు.

"మర్నే వొత్తా! డబ్బులు, డబ్బా జాగర్త!" అంది.

"కసింత మొక్క లేదన్నా కని పిత్తామేమో సూడే బుల్లి! అటి పాలు కళ్ళల్లో పిండుకుంటేగాని

ఈ ముష్టాలు నయింకావు—"
అని కేకపెట్టాడు.

"మూర్తాలే!" అని, సత్తి తొందర తొందరగా చింతతోట వయిపుకు సాగిపోయింది.

"కంటి ఆపరేసనని వెళ్ళావు, ఏమయింది? సేత్తామన్నారా?" అని కుష్ఠు ఈశూబు పలకరించాడు.

నాగడు బదులు చెప్పలేదు. ఆలోచనలో పడ్డాడు. మనస్సంతా దిగులు క్రమ్ముకుంది—ఈ పిల్లదాని బతుకెట్టా కడతేరుతుందో? దావికొక అండ దొరికితే, దాని బతుకొక దరిజేరితే సూసుకొని తను ఈ ముసలిపేణం వదిలేత్తాడు.

నాగడి మనస్సులో ఒక ఆలోచన వచ్చింది. తళుక్కున ఒక రూపం మెరిసింది. ఒక ఆశ పొడచూపింది-అది రిక్షారంగడు. మనిషి మంచోడులాగా వుంటాడు. తన కూతురంటే ప్రాణం పెట్టుతాడు. వాడికి వెనకా ముందు ఎవరూ లేరు. వాడి అండలో తన బంగారు తల్లి బతుకు ఎట్టాంటి చీకూ చింత లేకుండా ఎల్లమారి పోతూంది.

ఇలా ఇక్కడ నాగడు తన మనస్సులో ఒక చిన్న ఆశకు వూపిరి పోసుకుంటున్న సమయంలో అక్కడ చింతతోటలో—



ఒక పెద్ద చెట్టు చల్లని నీడలో సూకలగంజి కాస్తోన్న సత్తితో రంగడు- "ఈ దశేరా పండుక్కి నిన్ను నా గుడిశకు తోలుకు పోతానే సత్తీ!" అని అంటున్నాడు.

సత్తి సల్లని చెంపల్లో సిగ్గు! దాని లేత గుండెల్లో పులకరింపు!

కొన్నాళ్ళక్రిందట ఏర్పడ్డ వారిపరిచయం, రోజు రోజుకూ రెమ్మలూ, కొమ్మలూ వేయసాగింది.

ఈ మధ్య ఒక చీకటి చలి రాత్రి ఒక షాపు అరుగుల మీద సత్తి- అప్పటిదాక 'మొగవాసన' చూడని నికార్సయిన 'కన్నెగుంట' అని రంగడు తెల్సుకున్నాడు. నిజంగానే మనస్సు యిచ్చాడు. మనువాడతానని ముందుకొచ్చాడు.

* * *

ఆనాటి రాత్రి బాగా ప్రొద్దుపోయాక, ఏదో కొట్టు అరుగుల మీద—

సత్తి తండ్రితో ఏదో చెప్పాలని- చెప్పటానికి సిగ్గు అడ్డువచ్చి "అయ్యా....మరీ....అయ్యా...."

అంది. "ఏంటే! పిచ్చి సన్నాసి!" అని అన్నాడు నాగడు ప్రేమగా.

ఆ రోజు ఉదయం రంగడు తనతో చెప్పిన మాటను మెల్ల మెల్లగా, సిగ్గు సిగ్గుగా, సగం సగంగా, "ఈ దసేరా పండుక్కి- ఆడు- అదేనే అయ్యా- ఆడు లేడు- రం-గ-డు నన్ను ఆడి గుడిశకు తోలుకు పోతాను అన్నాడు..." అని తన అయ్యతో చెప్పింది.

నాగడికి మొదట అర్థం కాలేదు. అర్థమయ్యాక యమ సంబర పడిపోయాడు.

* * *

రెండు రోజుల తర్వాత ఒక మధ్యాహ్నం అజాంబాద్ (హైదరాబాదులో ఇండస్ట్రియల్ ఏరియాగా పిలవబడే ప్రాంతం) లోని పొగ గొట్టాలు వదిలే పొగకూ, రకరకాల వాసనలకూ తట్టుకోలేక సూర్యుడు పడమటి దిక్కు వయిపుకు పాకిపోతున్న సమయంలో—

నాగడు, కూతురు సత్తి వెన కాల కర్ర పోటేసుకుంటూ పోతున్నాడు.

తండ్రీ కూతుళ్ళ అడుగులు వడిగా, వుషారుగా పడుతున్నాయి.

"ఆ కపింది మొక్క లేడున్నా యని సెప్పాడే రంగడూ!"

"ఈడేనే అయ్యా! నూనె కంపినీ కాడ సూశానని సెప్పాడే"— అని అంటూ ఒక చోట ఆగింది.

నూనె కంపెనీ కెదురుగా వున్న ఖాళీస్థలంలో చాల పిచ్చి మొక్కలున్నాయి. వాటిల్లో ఆ కపింది మొక్కలు కూడా వున్నాయి. సత్తి మొగం వికసించింది. "ఇగ్గో! ఈడున్నాయి అయ్యా!" అంది.

నాగడు తన జోలీ, చేతికర్రా, డబ్బా ఒక ప్రక్కన పెట్టి గొంతు కూర్చున్నాడు.

ఆ ఆకుల్ని చేత్తో పట్టుకుని తడిమి చూచి, సంతోషంగా "ఈ ఆకులేనే బుల్లీ!" అన్నాడు.

"ఆటి రసం మెల్లగా నా కళ్ళల్లోకి పిండు. మనసుమంటోళ్ళకు ఈటి పాలే మందూ, ఆపరేషనూ. మూడు రోజులు వరుసగా పిండుకుంటె సుక్లాలూ, గిల్లాలు పోతాయి."

ఇలా అంటూ సత్తి చేత తన రెండు కళ్ళల్లోనూ ఆ పాలు పిండించుకున్నాడు.

"అయ్యా! రెండు రోజులనట్టీ నాకూ వూకే కళ్ళు మంట పెట్టుతున్నాయి. ఈటికి కళ్ళ మంటలు పోతాయా అయ్యా!" అని అమాయ

కంగా అడిగింది. సత్తి.

"అన్నీ పోతాయే పిచ్చి సన్నేసి! రా-రా ఇట్టా రా. కూకో! నీ కళ్ళల్లో నేను పిండుతా. ఇప్పుడంటే ఈ ఆముపత్తుర్లూ, ఈ అపరేసనులూ వచ్చాయిగానీ, మా సిన్నప్పుడు ఇసుమంటి వైజ్జగాలే కదే పిచ్చి సన్నేసి!" అని అంటూ సత్తి రెండు కళ్ళల్లో ఆ పాలు పిండేడు.

కళ్ళు మూసుకుని యిద్దరూ ఎదురుబదురుగా కూచున్నారు.


## శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్స్ స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద, ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాస్-17.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్తప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క డోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్యస్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్వస్థులు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం- రండి.

బ్రాంచీలు:-తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరువబడును.

రెండు విమిషాలయ్యే సరికి యిద్దరికీ కళ్ళు మంటలు పుట్టటం మొదలుపెట్టాయి. క్రమంగా ఆ మంటలు ఎక్కువయి, కళ్ళు భగ్గున మండిపోతున్నట్లనిపించ సాగాయి. కను గ్రుడ్లల్లో వాడి సూదులు గ్రుచ్చుతున్నట్లూ, కనుగ్రుడ్లను పీకేస్తున్నట్లూ భరింపరాని బాధ!

సత్తి ఆ బాధను తట్టుకోలేక కేకలుపెడుతూ ఏడవ సాగింది.

నాగడు కూడ ఆ బాధకు విల విల్లాడిపోయాడు. హృదయ విదారకంగా రోదించ సాగాడు.

వాళ్ళ కేకలూ, ఏడ్పులూ ప్రక్కనే వున్న యాసిడ్ ప్లాంట్ సైరను కూతలో కలిసి పోయాయి.

సూర్యుడు ఏమీ తెలియనట్లు, ఏమీ పట్టనట్లూ మొగం చాటేసుకుని జారుకొంటున్నాడు.

కాని, ఆ సూర్యుడికి తెలుసు- ప్రక్కనే వున్న యాసిడ్ ప్లాంట్ వాళ్ళు రోజూ అనేక రకాల ద్రావకాల మడ్డి నీళ్ళను గోడకి అవతల వైపు పోస్తారనీ, ఎన్నాళ్ళగానో ఆ ద్రావకపు నీళ్ళను పీల్చిన ఆ ఆకుల్లోని పాలు కంటి జబ్బులను నయంచేయలేవు సరికదా- వున్న కళ్ళను కాస్తా పోగొట్టుతాయనీన్నూ!

* * *

చిక్కడపల్లిలో శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిముందు పూర్తిగా కళ్ళు కనిపించని యిద్దరు తండ్రీ కూతుళ్ళు కూర్చుని, "అయ్యా! కళ్ళులేని కబోదులమయ్యా!" అని అడుక్కుంటూ వున్నారు.

వాళ్ళు-నాగడూ, వాడి కూతురు సత్తీనూ.

నాగడు కాసేపు మౌనంగా వున్నాక, "రంగడు పత్తా లేకుండా పోయాడేంటే?" అన్నాడు.

"ఆళ్ళారెళ్ళాడంటనే అయ్యా! ఆడు తప్పకుండా వత్తాడు. నన్ను ఆడి గుడిశెకు తోలకు పోతాడు" అంది సత్తి ఆత్మవిశ్వాసంతో.

అప్పుడు కొత్తగా పెళ్ళయిన దంపతులు దేముడి దర్శనం చేసుకుని బయటికి వచ్చారు. గుడి మొదలులోనే కూర్చున్న సత్తి మనుషుల అలికిడి విని, "అయ్యా! కళ్ళులేని కబోదిని బాబాయ్యా!" అంది తన చేతిలోని బొచ్చెను ఎత్తి పట్టుకుని.

ఆ బొచ్చెలో ఆ దంపతులు చిల్లరడబ్బులు వేశారు.

ఆ జంట ఎవరో కాదు— రంగడూ, వాడి కొత్త పెళ్ళామున్నూ.

రంగడు ఒక్క క్షణం నిలబడి బరువు గుండెలతో సత్తిని తేరి పార చూచి, దీర్ఘంగా నిట్టూర్చాడు!

*